# ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి




# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 30 అక్టోబర్ 2024 | ■ 10 పేజీలు


# సమగ్ర సర్వేకు రెడీ

## 6వ తేదీ నుంచి షురూ



తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కార్ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో కీలక ముందడుగు పడింది.. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఇప్పటికే కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై అసెంబ్లీలోనూ ఆమెదం లభించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం సమగ్ర ఇంటింఇ కుటుంబ సర్వే పేరుతో ఫామ్‌ను విడుదల చేసింది. ఈ సర్వేలో భాగంగా.. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు సంబంధించిన.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్న వివరాలకు సంబంధించిన ప్రశ్నలను ప్రభుత్వం విడుదల చేసిన ఫామ్‌లో పొందుపరిచారు. ఇక ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.. నవంబర్ 6వ తేదీ నుంచి మొదలు కానుంది. ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక శాఖకు ఈ సర్వే బాధ్యతలను అప్పగించింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.. నవంబర్ 6వ తేదీ నుంచి మొదలు కానుంది. రాష్ట ప్రణాళిక శాఖకు ఈ సర్వే బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు జీవో నెంబర్ 18ను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన విషయం తెలిసిందే. సమగ్ర కుటుంబ సర్వే చేయాలని ఫిబ్రవరి 4న కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని గతంలో అసెంబ్లీ ఆమోదించడంతో ఈ మేరకు అధికారులు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనున్నారు.

- ■ దరఖాస్తు ఫాం విడుదల చేసిన సర్కార్
- ■ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి వివరాలు
- ■ రెండు పార్టులుగా వివరాల సేకరణ..

9లో



## ఇథనాల్ ఫ్యాక్టరీ మా కొద్దు

- ■ వంద రోజులకు చేరిన గ్రామస్తుల దీక్ష
- ■ ఆలయం వరకు పాదయాత్ర..
- ■ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామస్తుల నినాదాలు
- ■ దీక్షా స్థలంలోనే వంటావార్పు

దిలావర్పూర్ మండలంలో దిలావర్పూర్ - గుండపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరే కంగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 100 రోజులకు చేరింది. దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు 100వ రోజు పురస్కరిం చుకొని వివిధ కార్యక్రమాలు చేపట్టారు. దీక్ష స్థలం నుంచి హ్రనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు.

వివరాలు 10లో

## బెల్లంపల్లిలో.. అఘోరీ మాత

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆకస్మికంగా అఘోరీమాత ప్రత్యక్షమైంది. మంగళవారం రాత్రి ప్రత్యేక వాహనంలో కన్నాల ప్రధాన జాతీయ రహదారిపై అఘోరీమాత ప్రత్యక్షమవడం పట్టణంలో చర్చ నీయంశంగా మారింది. వాహనంలో నుంచి అఘోరీమాత రోడ్డుపై కొద్దిసేపు ఫోన్‌లో మాట్లాడడం చూసిన అక్కడున్నవారు ఒక్కసారిగా అవాకయ్యారు. అఘోరీ మాతకు కొంత మంది యువకులు పండ్లు అందజేసి సమస్కరించారు.

వివరాలు 10లో



## హాజీపూర్‌లో పెద్దపులి కలకలం

మంచిర్యాల జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ధర్మారం, టీకనపల్లి గ్రామాల సరిహద్దుల్లో పెద్ద పులి సంచరించినట్టు అటవీశాఖ అధికారులు గుర్తించారు. మంగళవారం బుగ్గగుట్ట ప్రాంతంలో గొర్రెల మందపై దాడి చేసి మూడు గొర్లను చంపి తిన్నట్టు కాపారులు తెలిపారు. పులి దాడి తెలుసుకున్న గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు పాదముద్రల ఆధారంగా పెద్దపులి సంచరిస్తున్నట్టు నిర్ధారించారు.



## గుత్తగా తెచ్చి.. గుట్టుగా అమ్మి..!

- ■ టపాసుల దందా ■ రహస్యంగా గోదాముల్లో నిలువ ■ పేలుతున్న అక్రమ టపాసులు
- ■ దొడ్డిదారిన మార్కెట్లోకి సరఫరా ■ రవాణా బిల్లుల్లో నిర్వాహకుల మాయాజాలం
- ■ సరుకు చూపేది రూ.వందల్లో.. రవాణా చేసేది లక్షల్లో ■ పట్టించుకోని అధికారులు
- ■ ఉమ్మడి జిల్లాల్లో ప్రతీ ఏటా కోట్ల రూపాయల్లో అక్రమ టపాసుల వ్యాపారం..

తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు సాగుతోంది ఏటా దీపావళి బాణసంచా వ్యాపారం.. చిన్నా, పెద్ద తేడాలేకుండా సందడిగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను కొందరు అక్రమార్కులు తమకు సిరులు కురిపించే వేడుకగా మార్చుకుంటున్నారు. పండుగకు ఒక్క రోజు ఉండడంతో అధికారులు బాణసంచా విక్రయాలకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని హెచ్చరిస్తుంటే.. ఇప్పటికే కొంత మందది సరుకు అక్రమ మార్గంలో టపాసులు తీసుకువచ్చి డంప్ చేశారు. అవి అధికారికంగా తీసుకువచ్చిందేనా..? లేక దొడ్డిదారిన తీసుకువచ్చినవా? అన్న విషయాలను అధికారులు పట్టించుకోవడం లేదు.

పూచీకత్తు చెల్లించలేని ఖైదీల సమాచారం వారి

## కుటుంబాలతో చర్చించాలి

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



# సంస్కృతి, సంప్రదాయాలను మరవద్దు

- గిరి పల్లెల్లో దండారి సంబురాలు..
- ప్రతీ దండారి ఉత్సవాలకు 15 వేలు మంజూరు
- భావితరాలకు మన సంస్కృతిని తెలియజేయాలి
- ఖానాపూర్‌ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**సిరికొండ, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
తరతరాలుగా ఆచరిస్తున్న సంస్కృతి సంప్రదాయాలను మరువద్దని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం సిరికొండ మండలంలోని సాత్మోరి, బోరింగ్ గూడా గ్రామాలలో దండారి ఉత్సవాలలో పాల్గొన్నారు. ముందుగా దేవతలకు ఎమ్మెల్యే పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని తెలిపారు.ప్రకృతిని దైవంగా భావించి పూజలు చేయడం తరాలుగా వస్తున్న ఆనవాయితని పేర్కొన్నారు. దండారి ఉత్సవాలలో డీజేలు పెట్టొద్దని సూచించారు.ఆకాడి పండుగ నుండి మొదలుకొని దీపావళి పండుగ వరకు ఆదివాసీలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ దండారి ఉత్సవాలు అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాలకు 1కోటి 50 లక్షలు మంజూరు చేసిందని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని వెయి గ్రామాల్లో ప్రతి దండారికి 15వేల రూపాయల చొప్పున అందిస్తామన్నారు.దండారి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయడం పట్ల వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు ఖానాపూర్ నియోజవర్గ ఆదివాసీ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరి పల్లెల్లో దండారి సంబురాలు..

**తలమడుగు, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంతో పాటు గిరి గ్రామాలైన ఝరి, పునాగూడ, తొక్కిగూడ, ఉమ్రి కొసయి, చెర్లపల్లెలోని ప్రజలు గుస్సాడి సంబరాల్లో మునిగి తెలుతున్నారు. వివిధ రూపాలలో అందమైన నెమలి ఈకల తల పాగాలతో డెంసా నృత్యాలతో ఎక్కడ చుసినా పండగ వాతావరణం నెలకొంది. ఆడ,మగ, పిల్లా జెల్లాలతో అందరు తమ దేవతలను కొలుస్తూ చల్లగా ఉండాలని పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం తమ దేవతలను కొలుస్తూ దండారి నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయం అని గిరిజన పెద్దలు చెపుతున్నారు. ఒక ఉరి వారు మరో ఊరికి దండారిగా వెళ్తూ తన గుస్సాడి ప్రదర్శనలు ఇస్తారు. వారికి వేరే ఊరు గిరి ప్రజలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇస్తారు. ఆ రోజంతా వారు గుస్సాడి ప్రదర్శనలతో కనువిందు చేస్తుంటే కన్నులకు కనువిందుగా చూపరులను ఆకట్టుకుంటుంది.





# సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క





**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బంధీగా చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హాజరు కాగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమక్కుమారెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ్య (సీతక్క), రాష్ట్ర ఐ.టి.శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర ఆబ్కారీ, పురావస్తు శాఖ మంత్రి జూపెల్లి కృష్ణారావు లతో పాటు హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. మంత్రి మండలి నిర్ణయంతో రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ బ్లాక్లను కేటాయించి ఒక బ్లాక్ క్రింద 150 కుటుంబాలు కేటాయించి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన స్టిక్కర్లు, మార్గదర్శకాలు, ఇతర సామాగ్రి, ఇళ్ళ జాబితా వివరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాక్ 150 నుండి 175 వరకు కుటుంబాలు ఉన్నట్లయితే 1 యూనిట్, 175 కంటే అధికంగా ఉంటే అట్టి బ్లాక్ లను చిన్న యూనిట్లుగా విభజించి సర్వే నిర్వహించాలని, ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్లకు డేటా సేకరణ పర్యవేక్షించేందుకు ఒక సూపర్వైజర్న నియమించడం జరుగుతుందని, ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సూపర్వైజర్లు సందర్శించి వివరాలను పునఃపరిశీలించాలని తెలిపారు. నోడల్ అధికారుల నియామకంలో డాటా, కమ్యూనిటీ నిర్వహణ, జనగణనలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర అధికారులు, క్షేత్ర స్థాయి బృందాలు సమన్వయంతో పని చేసి ఎన్యుమరేషన్లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతి జిల్లా నుండి 5 మందిని ట్రైనర్స్ ఆఫ్ ట్రైనర్స్ గా ఎంపిక చేసి ప్రతి శిక్షకుడితో 5 మండలాలలోని శిక్షకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి మండల స్థాయి శిక్షకులు మండలంలో గరిష్టంగా 50 మంది ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వే సమయంలో కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఒక వేళ వ్యవసాయ భూమి కలిగి ఉన్నట్లయితే ధరణి పాస్ పుస్తకం అందుబాటులో ఉంచుకునేలా తెలియజేయాలని, ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్ను అట్టి ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సర్వే ఉద్దేశ్యం ప్రజలకు అవగాహన కల్పించాలని, సూపర్వైజర్లు క్షేత్ర స్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. సర్వేలో వివరాల సేకరణ అనంతరం ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని నిష్ణాతులైన డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత నమూనాలో వివరాలు నమోదు చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో రోజువారి పురోగతిని అదే రోజు సాయంత్రం 6 గంటలలోపు ప్రణాళిక శాఖకు అందించాలని, నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నవంబర్ 1 నుండి 3వ తేదీ వరకు ఇండ్ల సంబంధిత సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని, 3 నుండి 5వ తేదీ వరకు గుర్తించిన ఇండ్లకు స్టిక్కర్లు అతికించాలని, 6 నుండి 18వ తేదీ వరకు గుర్తించిన ఇండ్ల నుండి పూర్తి సమాచారాన్ని సేకరించాలని, 19 నుండి 27వ తేదీ వరకు సేకరించిన వివరాలను నిర్ణీత నమూనాలో నమోదు చేయాలని, 27 నుండి 29వ తేదీ వరకు వివరాలను పునఃపరిశీలించి 30వ తేదీన నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాల వినియోగం పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ముందుగా మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతీక్ బేగం మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యా పనితీరు, మానసిక ఆరోగ్యం మొత్తం శ్రేయస్సును ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ డా. కోటయ్య శారీరక మానసిక ఆరోగ్యంపై స్వల్పకాలిక దీర్ఘకాలిక ప్రభావాలను వివరిస్తూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు. మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన చట్టాలలో వివరించిన శిక్షలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, కృనాల్, గోపాల్, బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



### సీసీఐ కామర్షియల్ పర్చేస్‌లో వస్తే

# రైతులకు గిట్టుబాటు ధర

### సీసీఐ డిప్యూటీ జీఎంకు జోగురామన్న వినతి

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీసీఐ కామర్షియల్ పర్చేస్ లో వస్తే రైతులకు గిట్టుబాటు ధరల లభిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. మంగళవారం పత్తికి మద్దతు ధర పెంచాలని కోరుతూ సీసీఐ డిప్యూటి జీఎం ఆధ్యా మిశ్రాను కలిసి వినతిపత్రం అందించారు. పలు విషయాలపై చర్చించి గుజారాత్ పత్తికంటే ఆదిలాబాద్ పత్తి ఎందులో తక్కువగా ఉందని అడిగారు. ఇక్కడ తక్కువ ధర పెట్టడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై సీసీఐ ఎండీతో ఫోన్లో మాట్లాడి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మాట్లాడుతూ ఈనెల 25న పత్తి కొనుగోళ్లు ప్రారంభమాయ్యయని, అదే రోజు ఎమ్మెల్యే రాత్రి అధికారులు, వ్యాపారులతో గూడుగోన చేసి ధర నిర్ణయమైందని ప్రకటించారన్నారు. ఒక పక్క రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేస్తున్న పట్టించుకోలేదన్నారు. వ్యాపారులతో కుమ్మక్కై గూడుగోన చేశారన్నారు. పత్తి కొనుగోళ్లు ఉంటాయని తెలిసి ఎమ్మెల్యే పార్టీకి మిటింగ్ వెళ్లారన్నారు. పార్టీ మిటింగ్లకు హాజరు కావాలి కానీ రైతులను మర్చిపోవడం సరికాదన్నారు. గతంలో తాము కూడా అధికారులు, రైతులు, వ్యాపారులతో సమావేశం నిర్వహించి ధర నిర్ణయించిన తరువాత కొనుగోళ్లు ప్రారంభించామన్నారు. సీసీఐ కూడా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలున్నాయని చెబుతున్నారన్నారు. ఒక రాష్ట్రంలో ఓ ధర తెలంగాణలో మరో ధర ఇవ్వడం సరికాదన్నారు. ఆదిలాబాద్ పత్తికి మంచి డిమాండ్ ఉందని, మద్దతు ధర పెంచాలని కోరారు.. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి విన్నవించి ధర పెంచడంలో ఒత్తిడి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రోకండ్ల రమేష్, నర్సింగ్, ప్రహ్లాద్, జగదీష్ ఉన్నారు.

# కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా ఆదేశం**



**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
సామాజిక, ఆర్ధిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల సమగ్ర ఇంటింటి కుటు-ంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక, ఆర్ధిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటు-ంబ సర్వే పై జిల్లాస్థాయి మాస్టర్ -ట్రైనర్లనుద్దేశించి ఏర్పాటు- చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణ సందర్భంగా మాస్టర్ -ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు , సుపర్వైజర్లకు తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో సామాజిక, ఆర్ధిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటు-ంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ- సైతం పక్కాగా నిర్వహించాలని , సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్లో నిర్వహించడం జరుగుతుందని, మండలల వారీగా ఎం.పి.డి.ఓలు, తహసీల్దార్లు ఎమ్యూనరేటర్ల ఎంపికను పకడ్బందీగా నిర్వహించి వివరాలను అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ను ఆదేశించారు. డేటా ఎంట్రీ- ఆపరేటర్లను ఐడెంటిఫై చేయాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ -ట్రైనర్లు సర్వే ఏవిధంగా చేయాలన్నది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికి అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఉక్ష వినోద్ కుమార్, జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, శ్రీలత, మున్సిపల్ కమిషనర్ ఖ్నక రాజు, డీఎల్పీఓ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.





## ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమించాలని సీఆర్ఓ కమిటీ సభ్యులు అన్నారు. ఈ విషయమై మంగళవారం కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో గత కొన్ని నెలల నుంచి (ఫుడ్ సేఫ్టీ) ఆహార భద్రత అధికారులు లేకపోవడం వలన హెూటలో కుళ్ళిపోయినటువంటి ఆహార చెడు పదార్థాలు తినడం శుభ్రత లేనందున ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తనిఖీలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీఆర్ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇర్ఫాన్, వైస్ ప్రెసిడెంట్, రామడుగుల మల్లేష్. ఉమ్మడికార్యదర్శి చాంద్, డిప్యూటీ సెక్రటరీ చింతల సురేందర్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ వెంకటేష్ ఉన్నారు.



## మహారాష్ట్ర దండారిల ఆటపాట

**బోథ్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలో గత పక్షం రోజులుగా ఆదివాసీలు దండారి ఉత్సవాలను సంబరంగా జరుపుకుంటున్నారు. గుస్సాడీ వేషధారణ వేసిన ఆదివాసీలు గ్రామ గ్రామాలు తిరుగుతూ గుస్సాడీ ప్రదర్శన చేస్తూ ఉంటారు. ఆరోజు అక్కడే బస చేసి మర్నాడు వేరే గ్రామానికి వెళుతూ ఉంటారు. ఈ విధంగా ఆదివాసి గ్రామాలు అన్నీ కూడా దండారి సంబరాలతో ఆదివాసి గ్రామాలన్నీ పండుగ వాతావరణంలో ఉంటాయి. జిల్లా స్థాయిలో ఉన్న ఆదివాసి గ్రామాల్లోనే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర గ్రామాల నుంచి కూడా గుస్సాడీ వేషధారణలో ఆదివాసులు తమ బంధువుల గ్రామాలకు వస్తూ ఉంటారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు మహారాష్ట్రలోని పాటోద, మార్క గూడా గ్రామాలకు చెందిన దండారీలు మండలంలోని పార్డి (కె) గ్రామానికి వచ్చి కోలాటాలు వాడి, తమ గుస్సాడి ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీలు తమ ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు.

## ట్రాఫిక్ పోలీసులుగా విద్యార్థులు



**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఎన్సీసీ విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో దివాలి విత్ మై భారత్ లో భాగంగా పట్టణంలోని వివిధ ప్రధాన కూడలలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి విధులను నిర్వహించారు. ట్రాఫిక్ విధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్ను కలిసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం, జిల్లా యువజన అధికారి సుశీల్ భడ్, ట్రాఫిక్ సిఐ బి.ప్రణయ్ కుమార్ ఎన్సిసి కేర్ టేకర్ చంద్రకాంత్, ఎన్ఎస్ఎస్ పిఓలు పృథ్వీరాజ్, యాకూబ్ అలీ, క్యాడేట్లు, వాలంటీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి నాయకులు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు భారీగా ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ కు తరలివచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షా ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల ఆందోళన నేపథ్యలో హామీ ఇచ్చిందన్నారు. ఇప్పుడు దాని ఉసే తీయడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల 400 వందల కోట్ల రూపాయల బకాయిలున్నాయన్నారు. స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం వీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్, నగర కార్యదర్శి కార్తీక్, నిఖిల్, మహేష్, సంజయ్, అధిత్య, రుతిక్, సాయి, ఆశ్వీత పాల్గొన్నారు.

## మసాలా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**దండారి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మసాలా గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బేల మండలంలోని మసాలా గ్రామ మాజీ సర్పంచ్ బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామస్తులు తనకు అండగా ఉన్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మసాలా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం, ప్రస్తుత అధికారం ఉన్న ప్రభుత్వం నిధులను పక్కదోవ పట్టించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, గణష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.

**ఆదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను**

ఆదిలాబాద్ రూరల్, జైనాథ్, గుడిహత్నూర్, మావాల, సిరికొండ, నేరడిగొండ బజార్హత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, తాంసి, భీంపూర్ తలమడుగు, బేల

ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition

ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY





## మంచిర్యాల ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు

**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల మండల అధికారిగా శ్రీనివాస్ రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపకన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## నర్సరీని పరిశీలించిన ఏపీవో



**నెన్నెల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని చిత్తాపూర్, గుండ్ల సోమారం, నార్వాయిపేట, కొత్తూరు, చిన్న వెంకటాపూర్, అవడం, గంగారం, గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న నర్సరీల పనులను ఏపీఓ నరేష్ మంగళవారం పరిశీలించారు. ఏపీఓ మాట్లాడుతూ లక్ష్యం ప్రకారం సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతగా చేయాలని సిబ్బందికి సూచించాడు.కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## క్యూబాపై దౌర్జన్యం నశించాలి



**జన్నారం, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
క్యూబాపై సామ్రాజ్యవాద దౌర్జన్యం నశించాలని సీఐటీయూ జన్నారం మండల సీనియర్ నాయకులు కూకటికారి బుచ్చయ్య అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ క్యూబాపై అమెరికా వేసిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. దీనిపై ఐక్యరాజ్య సమితిలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంబటి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియలో పూర్తి వివరాలు సేకరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా నియమించబడిన ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వం అందించిన నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గణాంక అధికారి సత్యం, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సిబ్బందికి సర్వే నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేటర్లకు కేటాయించిన బ్లాక్ల ప్రకారం వివరాలు సేకరించాలని, వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో పాల్గొన్న వారికి ప్రభుత్వం నుండి తగిన గౌరవ వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపల్లి పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**కాసిపేట, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
కళోత్సవంతో పాటు క్రాఫ్ట్ మేళలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన మండల కేంద్రంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను,గైడ్ టీచర్ బండ శాంకరిలను మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి అభినందించారు.ఈ సందర్భంగా మంగళవారం ముత్యం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. అక్టోబర్ 16, 17వ తేదీల్లో మంచిర్యాలలోని సైన్స్ సెంటర్ లో జరిగిన జిల్లా స్థాయి కళోత్సవాలలో డ్రామా, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ అంశాలలో ప్రథమ స్థానాన్ని పొంది నవంబర్ 1, 2వ తేదీల్లో సీసీఆర్టీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు.అదే విధంగా నాటిక ప్రదర్శనలో పదో తరగతి విద్యార్థులు ఎం. రమ, ఎం. లక్ష్మణ్, 9 వ తరగతి విద్యార్థులు వి. విశ్వ సూర్య, ఎస్.కె అన్వర్, శివకుమార్, అలాగే ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ అనే అంశంలో పదో తరగతి విద్యార్థులు విందు ప్రియ, గాజుల నరేందర్ ప్రథమ స్థానాన్ని పొందారు.

## సింగరేణి పర్యావరణ విభాగ అధికారి పదవీ విరమణ



**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పర్యావరణ విభాగం అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ ఈనెల పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా ఉన్నత అధికారులు జ్ఞాపికను అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యమని పదవి విరమణ అనంతరము ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం.ఆర్ జి 3 ఏరియా రఘుపతి.. పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్.. జనరల్ మేనేజర్ కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ ఓ డి లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సాగు చట్టాలు, న్యాయ సహాయంపై అవగాహన




**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మండలంలోని సండ్రోంపల్లి వద్ద గల రైతు వేదికలో మండల పరిధిలోని రైతులకు మంచిర్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవా అథార్టీ సెక్రటరీ శ్రీమతి అర్పిత మారం రెడ్డి రైతు సాగు చట్టాలు మరియు న్యాయ సహాయ విధానాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ ఆర్ఓఆర్ చట్టం, సవరణలు, విత్తన చట్టం, భూ సంస్కరణలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.జిల్లా వ్యవసాయ అధికారి జి.కల్పన ప్రభుత్వ పరంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా సంబంధిత డీలరు ద్వారా రశీదు పొంది పంట కస్లామ్ పూర్తయ్యేవరకు భద్రపరచుకోవాలని, అలాంటప్పుడే పంటకు విత్తనం ద్వారా నష్టం వాటిల్లినప్పుడు చట్ట పరంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి ప్రభుత్వ పథకాలైన రైతు బీమా,రైతు భరోసా,పి.యమ్ కిసాన్,రైతు రుణ మాఫీ వంటి పథకాలు,చట్ట భద్రత పై అవగాహన కల్పించారు.న్యాయ సేవా డిఫెన్స్ కౌన్సిల్ అధికారి డి.సందాని రైతులు సాగు చట్టాలు తెలుసుకోవాలని సూచించారు. ... ముత్యం తిరుపతి, కనకరాజు, ఈజీఎస్ ఎపీఓ రజియా సుల్తానా, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య,మాజీ సర్పంచులు కోట రాయలింగు,సోదరి పుణ్ణం, తిరుపతి రైతులు గుర్రం శ్రీనివాస్, రాయమల్లు, రామచందర్, కమల మనహరరావ్, ఫిరోజ్,పెంచల రాజలింగు, హనుమంతు రెడ్డి,మండల పరిధిలోని విత్తన, ఫెర్టిలైజర్ డీలర్లు వెంకటేష్, శంకర్, మల్లేష్, శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కూరగాయల మార్కెట్కు గుండా మల్లేష్ పేరు పెట్టాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి సిపిఐ పట్టణ కార్యాలయం భాశెట్టి గంగారాం విజ్ఞాన్ భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట్ స్వామి గారు మాట్లాడుతూ బెల్లంపల్లిలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ భవనానికి జాతీయ నాయకులు భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన మహనీయులు గడ్డం వెంకట్ స్వామి పేరు పెట్టడం సరైనది కాదని, ఎందుకంటే ఈ కూరగాయల మార్కెట్ భవనానికి వారికి ఎలాంటి సంబంధం లేదని, స్థానికుడైన ఉద్యమ నేత నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసి నిజాయితీకి నిదర్శనమై అక్రమార్జనకు తావులేకుండా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పోరాట కెరటం అయినటువంటి అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ గారి పేరు పెట్టడం సరైనదని డిమాండ్ చేశారు, బెల్లంపల్లి గౌరవ మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీగా మేము ఖండిస్తున్నాం, కనుక ఈ విషయాన్ని పునసమక్షించి మరొకసారి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి గుండా మల్లేష్ పేరును నామకరణం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, లేనియెడల రిలే నిరాహార దీక్షలు అన్ని పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలిపినారు, పట్టణ కార్యదర్శి ఆడేపు రాజమౌళి మాట్లాడుతూ ఇంతకుముందు ఈ విషయమై కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, చైర్ పర్సన్కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పూర్ణిమ, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు బాపు, బెల్లంపల్లి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్ జిల్లా బికేఎంయు జిల్లా కార్యదర్శి మాణిక్యం, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
మంచిర్యాల జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, చెన్నూరు, బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, భీమిని, నెన్నెల, వేమనపల్లి, భీమారం, కోటపల్లి, జైపూర్, మందమర్రి, జన్నారం
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్కు ఫోన్ చేసి, వాట్సాప్లో మీ బయోడేటాను పంపండి.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## ఆయా శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

నవంబర్ 6 నుంచి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో సర్వే సూపర్ వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్డీవో లోకేశ్వర్ రావు ముఖ్య ప్రణాళిక అధికారి కోటయ్య నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో సర్వే ప్రక్రియ కోసం 15 శాతం అదనంగా 1400 మంది ఎన్యుమరేటర్లు అవసరమని, సమర్థులైన సిబ్బందిని గుర్తించి నియమించి వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. నోడల్ అధికారుల నియామకంలో డాటా, కమ్యూనిటీ నిర్వహణ, జనగణనలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర అధికారులు, క్షేత్రస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసి ఎన్యుమరేషన్‌లో తలెత్తే సమస్యలను పరిష్కరించి, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ ఈ సర్వేకు నోడల్ విభాగంగా వ్యవహరిస్తుందని, క్షేత్రస్థాయిలో ప్రతి మండలానికి ఒక నోడల్ ఆఫీసర్ గా జిల్లా స్థాయి అధికారిని నియమించాలని, అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరించాలని, సర్వే విజయవంతానికి కలెక్టర్లు స్వీయ పర్యవేక్షణ జరపాలని





సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి వివరాలను కూడా సర్వే సందర్భంగా సేకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించాలని, సర్వే నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్‌ను ఎన్యుమరేటర్లకు సమకూర్చాలని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికే ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్కులను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వే కోసం వెళ్లిన సమయంలో ఎన్యుమరేటర్లు హుందాగా వ్యవహరించాలని, సర్వే ప్రధాన ఉద్దేశ్యాన్ని తెలియజేయాలని, ప్రశ్నావళికి అనుగుణంగానే సమాచారం సేకరణ జరపాలన్నారు. సమాచారాన్ని ఆన్ లైన్లో నిక్షిప్తం చేసేందుకు సరిపడా ఆపరేటర్లను నియమించి వారికి శిక్షణ ఇప్పించాలన్నారు. అంతకుముందు బదిలీ పై వెళ్తున్న జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణును సన్మానించారు.

## పరీక్షల ప్యాట్లు అందజేత



**కాగజ్‌నగర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలంలోని బట్టుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కొమ్ము లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరిఖని వాస్తవ్యులైన ఆవుల రవి పద్మ ద్వితీయ పుత్రుడు ఆవుల యశ్వంత్ జయంతి అతని జ్ఞాపకార్థం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లీశ్వరి, జడ్పీహెచ్ఎస్ సీనియర్ ఉపాధ్యా యులు నాగేశ్వరరావు, శాంతి కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విలాస్, పుష్పలత, సిఆర్పి అర్జున్ పాల్గొన్నారు.

## వారి త్యాగాలు చిరస్మరణీయం

**బెల్లంపల్లి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బెల్లంపల్లి మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అఫ్జలుద్దిన్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణకు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. పోలీస్ కళాబృందంచే గ్రామస్తులకు డయల్ 100, సైబర్ క్రైమ్స్, షీ టీమ్స్, అవగాహన కల్పించారు.

## వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎఫ్‌వో నీరజ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగజ్ నగర్ డివిజన్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సోమవారం బెంగాలీ క్యాంప్‌కు చెందిన గౌతం అశోక్ ఠాగూర్ తన పొలంలో అమర్చిన విద్యుత్ తీగలకు చిక్కిన అడవి పందిని అదే క్యాంప్ కు చెందిన దీపక్ ఠాగూర్, ప్రణబ్ మండల్ అలియాస్ పింకు మండల్, శంకర్ బెపారిఅరవింద్ లతో పాటు హిరాపూర్ కు చెందిన కుమ్మరి పోచంలు కలిసి అడవి పందిని కోసి మాంసం ఇంటికి తరలించినట్లు వచ్చిన సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు ఇండ్లలో తనిఖీలు చేశారు. అడవి పంది మాంసం స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చిన ట్లు తెలిపారు. అలాగే ఏనుగు ప్రస్తుతం అటవీ ప్రాంతంలో లేదని, ఛత్తీస్గఢ్ సంచారిస్తోందని, అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఏనుగుకు సంబంధించిన సమాచారం తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## వారం రోజులు రైల్వే గేటు బంద్

### నిర్మాణ పనుల కోసం గేట్ నంబర్-57 మూసివేత

### నవంబర్ 1 నుండి 7 వరకు గేటు మూసివేత

**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మండలంలోని క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రైల్వే గేటు 7 రోజుల పాటు మూసివేయబడనుంది. రైల్వే శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. నవంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు గేట్ నంబర్-57 రైల్వే నిర్మాణ పనుల కోసం మూసివేయబడనుంది. ఈ సమయంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు రైల్వే శాఖ అధికారులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. పునరుత్పత్తి పనులు పూర్తయ్యాక రైల్వే గేటు తిరిగి తెరుచుకుంటుంది.




## సంస్కృతి, సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన

**బెల్లంపల్లి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం భారతీయ సంస్కృతి, సాంప్రదాయ పద్ధతిని వివరించడం జరిగింది. మన భారత దేశంలో 28 రాష్ట్రాలు 8 కేంద్ర పాలిత ప్రాంతాలను కలిగి ఉంది. అయినప్పటికీ ప్రతి రాష్ట్రంలో సొంత భాష, వివిధ మతాలను అనుసరిస్తారు. రకరకాల ఆహారపు అలవాట్లు, వివిధ రకాల దుస్తులను ధరించడం, నృత్య రూపాలు, కళారూపాలు ఉన్నప్పటికీ భారతదేశంలో ఉన్న భారతీయులందరూ ఒకరికొకరు సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ జీవనం సాగిస్తారు. భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం. రాజా రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తొలగించాలని వినతి పత్రం అందజేత

**తాండూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బోయపల్లి గ్రామంలో ఇండ్లపై నుంచి వెళ్తున్న 11 కేవి విద్యుత్ తీగలను తొలగించాలని మంగళవారం గ్రామస్థులు విద్యుత్ ఏఈ జాన్‌కు వినతి పత్రం అందజేశారు. బోయపల్లి గ్రామంలో నివాసముంటున్న మాసాడి తిరుపతి గృహము నుంచి గ్రామంలోని ఎస్సీ కాలనీ వరకు ఉన్న ఇండ్లపై ప్రమాదకరమైన 11 కెవి తీగలు ఇంటి పై నుండి ఉన్నాయని ఆ తీగలతో ప్రమాదం పొంచి ఉన్నందున విద్యుత్ అధికారులు అతీగలను ఇండ్లపై నుంచి తొలగించి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.



వినతి పత్రం అందజేసిన వారిలో మాసాడి నారాయణ, పున్నం గౌడ్, తిరుపతి, ప్రభాకర్, ఎలిగేటి రమేష్, ఇప్పరాజం, ఎం. కనకయ్య, ఎన్. మహేష్, సిహెచ్ .లక్ష్మణులు తదితరులున్నారు.


విలేకరులు కావలెను

ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.

కుమ్రంభీం జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను

సిర్పూర్(టి), చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్, దహేగాం, నార్నూర్, గాదిగూడ, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు),లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, రెబ్బెన

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition

ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

# పూచీకత్తు చెల్లించలేని ఖైదీల సమాచారం వారి కుటుంబాలతో చర్చించాలి

**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
జైలు జీవితం గడుపుతూ బెయిల్ పొందే అర్హత ఉన్న ఖైదీలు ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారి సమాచారాన్ని సేకరించి వారి కుటుంబ సభ్యులకు తెలుపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జైళ్ళలో వివిధ కేసుల్లో శిక్షణ అనుభవిస్తూ, బెయిల్ పొందడానికి అర్హత ఉన్నప్పటికీ, బెయిల్ కు సంబంధించిన పూచీకత్తు చెల్లించే ఆర్థిక స్తోమత లేని ఖైదీల కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సెక్రటరీ జి.రాధిక, డీఎస్పీ గంగారెడ్డి, జిల్లా జైలు సూపరిండెంట్ సిహెచ్ చిరంజీవి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వివిధ జిల్లాల నుంచి పలువురు మంత్రులతో కలిసి హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ నుంచి జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి సర్వేపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, సమగ్ర సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వేకు సంబంధించి విధివిధానాలను అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోవు ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు సంబంధించి ఇప్పటికే జిల్లాకు ఐదుగురు చొప్పున అధికారులతో 240 మంది అధికారులకు హైదరాబాదులోని ఎంసి ఆర్‌హెచ్ఆర్‌డిలో శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులకు శిక్షణలు నిర్వహించాలన్నారు. సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, నమోదు చేసే వివరాలు ఖచ్చితత్వంతో సమయాను సారంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఎన్యుమరేటరు 150 నుంచి 175 కుటుంబాల సర్వేను నిర్వహించాలన్నారు. సూపర్వైజర్లందరూ ఎన్యుమరేటర్లు నిర్వహించిన సర్వేలోని 10 శాతం సర్వే వివరాలను ర్యాండమ్‌గా పరిశీలించాలన్నారు. ఈ సూపర్వైజర్లందరూ ఎన్యుమరేటర్ల సర్వే తీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్వేకు సంబంధించి జిల్లాలోని స్థానిక సంస్థల లేదా రెవెన్యూ అదనపు కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ప్రణాళిక శాఖకు అందజేయాలన్నారు. సర్వే కోసమై ప్రజలంతా వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పట్టా పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అంతకముందు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను, అధికారులను ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి సర్వేను నిర్వహించాలన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, సీతక్కలు మాట్లాడుతూ, సమగ్ర సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ కుటుంబ సర్వేను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు.



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ఖానాపూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని,వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పెందిటి ఆడపడుచులకు పెళ్లికి అయ్యే ఖర్చును ప్రభుత్వం 1 లక్ష రూపాయలను అందజేస్తుందని తెలిపారు.పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో దోహద పడుతుందన్నారు. త్వరలో లక్ష రూపాయలు తులం బంగారం అందిస్తామని తెలిపారు. అధికారులు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను
## సద్వినియోగం చేసుకోవాలి
### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**కడెం, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
రైతులు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల వద్దే అమ్మకాలు చేపట్టాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం కడెం మండలంలోని కొండుకూరు పిఎసిఎస్, పాండ్వాపూర్–ఐకేపీ, లక్ష్మీపూర్–ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు దళారుల నమ్మొద్దన్నారు. తూకం విషయంలో ఎవరైన రైతులకు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తుందన్నారు. సన్న వడ్లపై 500 రూపాయల బోనస్ త్వరలో రైతులకు అందిస్తామన్నారు .రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రభుత్వ కొనుగోలు సెంటర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి







**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మారుమూల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ నగేష్ అన్నారు. మంగళవారం పెంబి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ విశాఖ ద్వారా 1 కోటి 56 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పార్లమెంట్ సభ్యులు పాల్గొన్ని మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని పెంబి మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన పెంబి మండలంలో విద్యా, వైద్యం, రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జూనియర్ కళాశాల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ నిరంతరం వైద్య సేవలు అందించాలని సూచించారు. మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంలో అధునాతన వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు ముఖ్య అతిథులను గ్రామస్తులు పూలమొక్కలను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజూర సత్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్, డీఈఓ రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ నర్సయ్య, ఎంపీడీవో రమాకాంత్ పాల్గొన్నారు.

# వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**కుభీర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో కలసి గ్రామంలో తిరుగుతూ వంద శతం ఇంటి పన్ను వసూల్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలతో పాటు కారోబారీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి రోజు గ్రామాలలో పారిశుధ్య పనులతో పాటు చెత్త సేకరణ ఇంటి పన్ను వసూలు పై ప్రత్యేక శ్రద్ధా సరించాలన్నారు ప్రతి రోజు గ్రామ పంచాయతీ సిబ్బందిని సామాన్వయం చేస్తూ గ్రామాల అభివృదికి పాటు పడాలన్నారు. ఏవైనా సమస్యలు ఏర్పడితే ఎంపీడీఓ మరియు ఎంపీఓ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్క్రానికి కృషి చేయాలన్నారు. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పావని హెచ్చరించారు నిర్నితా గడువులోగా పన్ను వసూల్ పూర్తి చేయాలని సూచించారు . అదే విదంగా కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల ప్రమాద భీమలపై ఎల్లమ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్ పంచాయతీ కార్యదర్శి లకు అవగహన కాలపించి



గ్రామంలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిని ప్రమాద భీమాలపై అవుఘున కల్పించి పూర్తి స్థాయిలో ప్రజలకు పథకాలు అందేలా చూడాలన్నారు.

విలేకరులు
కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే
సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల
సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
నిర్మల్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
నిర్మల్ సిటీ, సోన్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి)
సారంగాపూర్, ఖానాపూర్, మామడ, కుంటాల
కుభీర్, బాసర, తానూర్, లోకేశ్వరం, పెంబి, దస్తూరాబాద్
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

# ప్రభాత సమాచారం

MOVIE TIME

బుధవారం । 30 అక్టోబర్ । 2024




## హరి హర వీరమల్లు @150 డేస్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు. హాలీవుడ్ లెజెండరీ స్టంట్ డైరెక్టర్ నిక్ పవెల్ పర్యవేక్షణలో యుద్ధ వీరుడు హరిహరవీరమల్లు ఎపిక్ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేశారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా 150 రోజుల్లో అంటూ హరిహరవీరమల్లు కౌంట్ డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. రెండు డిఫరెంట్ షేడ్స్‌లో ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. అన్‌స్టాపబుల్ ఫోర్స్.. బద్దలు కొట్టలేని స్పిరిట్.. నేడు సాయంత్రం ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ కోసం వేచి ఉండండి.. అంటూ విడుదల చేసిన ఈ స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది.

## రేపు జై హనుమాన్ ఫస్ట్ లుక్




దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఈ ఏడాది హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నాడు. దీపావళి కానుకగా 'జై హనుమాన్' ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా ఎవరు నటించబోతున్నారు అనేది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. మరోవైపు ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. హనుమాన్ సినిమా క్లైమాక్స్‌లో చివరి ఐదు నిమిషాలలో వచ్చే హై ఏదైతే ఉందో అదే ఊపు జై హనుమాన్ సినిమాలో రెండు గంటలు ఉంటుందని వెల్లడించాడు.

## బుల్లెట్టు బండి




నటుడిగా, కొరియోగ్రఫర్‌గా, దర్శకనిర్మాతగా మల్టీ టాలెంటెడ్ స్కిల్స్ ఉన్న స్టార్ సెలబ్రిటీల్లో ఒకడు రాఘవా లారెన్స్. తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న లారెన్స్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. లారెన్స్ నటిస్తున్న ప్రస్తుత సినిమా బుల్లెట్టు బండి. మంగళవారం లారెన్స్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ తెలుగు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మంటల మధ్య గుర్రం కనిపిస్తుండగా.. లారెన్స్ సిగరెట్ తాగుతూ సూపర్ స్టైలిష్ కాప్ అవతార్‌లో నడుచుకుంటూ వస్తున్నాడు. ఇన్నసి పాండ్యన్ కథనందిస్తూ.. దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీకి శ్యామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నాడు.



## 'మనదే ఇదంతా'

మాస్ రాజా రవితేజ తన కెరీర్‌లోని ప్రెస్టీజియస్ 75వ చిత్రాన్ని ఇప్పటికే ప్రారంభించగా, ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. భాను బోగవరపు డైరెక్షన్‌లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన ఓ సాలిడ్ అప్డేట్‌ను మేకర్స్ దీపావళి కానుకగా రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. రవితేజ్ 75వ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అక్టోబర్ 30న సాయంత్రం 4.05 గంటలకు రివీల్ చేస్తున్నట్లు ఓ సాలిడ్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. 'మనదే ఇదంతా' అనే క్యాప్షన్‌తో రెండు వేళ్ల మధ్య సిగరెట్ పట్టుకున్న పోస్టర్‌ను చిత్ర యూనిట్ రివీల్ చేసింది. ఈ దీపావళికి మాస్ టపాసులు అందరినీ సర్‌ప్రైజ్ చేయడం ఖాయమని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ప్రొడ్యూస్ చేస్తున్నారు.



## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ఇచ్చోడ, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర గిరిజన గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ కిరణ్ కుమార్ నేతృత్వంలో 58 విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది కైలాస్ పాఠశాల ప్రవంతి తదితరులు ఉన్నారు.

### ఆయూష్ ఆధ్వర్యంలో

## ఆయుర్వేద శిబిరం

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ధనత్రయోదశి రోజును జరుపుకుంటామని ఆయూష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ధనవంతరి జయంతిని పురస్కరించుకోని ఆయూష్ ఆధ్వర్యంలో రిమ్స్ ఎదుట గల గణేష్ మందిర్ లో ఆయుర్వేద ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. రోగులకు పరీక్షించి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేదం కేవలం శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు వ్యాధుల చికిత్సపై దృష్టి పెడుతుందని మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ తెలిపారు. ఆయుర్వేదం మూడు ప్రధాన దోషాల సుత్రంపై ఆధారపడి ఉంటుందన్నారు. వాత, పిత్త, కఫం శరీరాన్ని సముతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుందన్నారు. ప్రతి సంవత్సరం ధనవంతరీ జయంతి సందర్భంగా ఆయూష్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ ను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ వాణి, ఆలయ ప్రతినిధులు దశరత్ పటేల్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే కోసం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, సందీప్ కుమార్ సుల్తానియా లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్ష్యాలు, విధివిధానాలు, కార్యాచరణ గురించి వివరిస్తూ, సర్వే విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఈ కార్యక్రమంలో అందరిని భాగస్వాములు చేస్తూ సర్వేను సమగ్రంగా జరిపించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న సమున్నత ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతోందని అన్నారు. సర్వే కోసం ఆయా బ్లాక్ ల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించాలన్నారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగా ఏర్పడిన కాలనీలు ఉంటే బ్లాక్ లను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒకరు చొప్పున






ఎన్యుమరేటర్లకు నియమించాలని, పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున సూపర్వైజర్లను సర్వే ప్రక్రియ పర్యవేక్షణ కోసం గుర్తించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్‌లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రణాళిక శాఖ ఈ సర్వేకు నోడల్ విభాగంగా వ్యవహరిస్తుందని, క్షేత్రస్థాయిలో ప్రతి మండలానికి ఒక నోడల్ ఆఫీసర్ గా జిల్లా స్థాయి అధికారిని నియమించాలని, అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరించాలని, సర్వే విజయవంతానికి కలెక్టర్లు స్వీయ పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి వివరాలను కూడా సర్వే సందర్భంగా సేకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించాలని, సర్వే నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ ను ఎన్యుమరేటర్లకు సమకూర్చాలని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికే ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్కులను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వే కోసం వెళ్లిన సమయంలో ఎన్యుమరేటర్లు హుందాగా వ్యవహరించాలన్నారు.

సర్వే ప్రధాన ఉద్దేశ్యాన్ని తెలియజేయాలని, ప్రశ్నావళికి అనుగుణంగానే సమాచారం సేకరణ జరపాలన్నారు. సమాచారాన్ని ఆన్ లైన్‌లో నిక్షిప్తం చేసేందుకు సరిపడా ఆపరేటర్లను నియమించి వారికి శిక్షణ ఇప్పించాలన్నారు. ఆన్ లైన్లో వివరాల నమోదులో తప్పిదాలు, లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని, సకాలం లో ఈ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, అన్ని శాఖలను సమన్వయపరుస్తూ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విజయవంతానికి కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జడ్పి సీఈఓ జితెందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**బోథ్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం సంభవించడంతో భార్య మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపిన వివరాల ప్రకారం ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన జాదవ్ మధుకర్, రమ్యకృష్ణ దంపతులు తమ ద్విచక్ర వాహనంపై కోకస్ మన్నూర్ నుండి ఆదిలాబాద్ వెళ్తున్నారు. వారి ద్విచక్ర వాహనాన్ని కారు వెనుక నుంచి ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మధుకర్ భార్య మార్గమధ్యంలో మృతి చెందింది. అతనికి తీవ్ర గాయాలు కావడంతో రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ పేర్కొన్నారు.

### టపాసుల విక్రయానికి

## అనుమతి తప్పని సరి

**ముథోల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**



అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్ పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో టపాసుల దుకాణం నిర్వహిం చుటకు తప్పకుండా లైసెన్సు తీసుకోవాలని అన్నారు టపాసుల దుకాణాదారులు ఎవరైనా లైసెన్సు తీసుకోకుండా టపాసుల దుకాణం పేరుతో కిరాణా దుకాణంలో కలిపి లైసెన్సు లేకుండా పెడితే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడినని ఆయన వెల్లడించారు.

## ఆదిలాబాద్‌ను ఆటల జిల్లాగా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తాం : ఎంపీ నగేష్

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌ను ఆటల జిల్లాగా తీర్చిదిద్దేదుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ గోడం నగేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పోర్ట్స్, యూత్ ఆఫైర్స్ లో సభ్యుడిగా ఎంపీని నియమించడంతో మంగళవారం ఆయా క్రీడ సంఘాల నాయకులు సన్మానించారు. ఆయన నివాసంలో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఎంపీ సత్కరించి రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అండ్ యూత్అఫెర్స్ లో సభ్యుడిగా తనను నియమించిందన్నారు. జిల్లాలో క్రీడాలను మరింత ప్రోత్సహించేలా కృషి చేస్తానన్నారు. ఖేలో ఇండియా ఆదిలాబాద్ ఎంపికైందని, హాకీ సింథటిక్ మ్యాట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా స్టేడియంలో క్రీడాకారులకు సౌకర్యాలు, వసతులు, క్రీడ సామాగ్రిని అందించేల కృషి చేస్తానని తెలిపారు. జిల్లాను ఆటల జిల్లాగా తయారు చేయడం తన లక్ష్యమని క్రీడ సంఘాల ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో గిరిజన క్రీడాల అభివృద్ధి అధికారి పార్థసారథి, ఆయా సంఘాల ప్రతినిధులు బాలూరి



గోవర్ధన్ రెడ్డి, రాష్ట్రపాల్, రఘుపతి, నడిమేల హరిచరణ్, ఎస్ఎస్ కార్యదర్శి కాంతరావ్, స్వామి, రాకేష్, జ్యోతిస్వారన్ ఉన్నారు.

## బీసీ మండల్ కమిషన్ అమలు చేయాలి

**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం బీపీ మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గాంధీ పార్కులో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మౌన దీక్ష చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ అప్పటి జనతా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయడానికి 1978లో బీపీ మండల్ కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. కమిషన్ దేశ వ్యాప్తంగా పర్యటించి 1980లో 40 అంశాలతో కూడిన నివేదికను అందజేసిందన్నారు. నివేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటుతున్నా ఏ ఒక్క సిఫార్సులను అమలు చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం బీపీ మండల్ సిఫార్సులను అమలు చేయాలన్నారు.

## ట్రైకార్ సబ్సిడీ నిధులను విడుదల చేయాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర వ్యాప్తంగా 265 కోట్లు పెండింగ్ ట్రైకార్ సబ్సిడీ నిధులను విడుదల చేసి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సమాఖ్య జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 32,122 లబ్ధిదారులకు 265 కోట్లు పెండింగ్ లో ఉన్న ట్రైకార్ సబ్సిడీ రుణాలను లబ్ధిదారులకు విడుదల చేసి నూతన యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమలు తెలంగాణ ఆదివాసి గిరిజన సమాఖ్య గా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు.



## బాధిత కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే

**సిరికొండ, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన రాథోడ్ రెడ్డి మహారాజ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



మార్కెట్‌కు రాజకీయ

# నాయకుల పేర్లు వద్దు

**బెల్లంపల్లి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సుబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, ఎన్సిపి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం లోని నూతన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని బెల్లంపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీలారద్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం బెల్లం పల్లి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమా వేశంలో బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ కు (కాకా ) గడ్డం వెంకట స్వామి పేరు పెట్టాలని కౌన్సిల్ తీర్మానించడం బాధాకరమని,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు మన్ననలు పొందడానికి ఆ పార్టీ నాయకులు పేర్లు పెట్టడం సమంజసం కాదని,వ్యక్తుల పేర్లు కాకుండా వ్యవస్థలో మార్పు తెచ్చి దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి, రిజర్వేషన్ల ప్రదాత,డా.బి. ఆర్.అంబేద్కర్ పేరు కూరగాయల మార్కెట్‌కు పెడితే ఈ నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా ఏకీభవిస్తారు, హర్షిస్తారని,కేవలం ఒక వ్యక్తి పేరు పెట్టడం చూస్తా ఉంటే ప్రజలంతా ఆచార్యపోతున్నారని, రాజకీయ రంగు పులిమినట్టు అవుతుందని, ఇతర పార్టీలు అధికారంలోకి వస్తే ఇదే తంతు కొనసాగుతూ ఆ రాజకీయ పార్టీల నాయకులు పేర్లు పెట్టుకుంటారని ఈ తంతును ఇక్కడితోనే ముగింపు పలకాలని కోరుతున్నాం కావున రాజకీయ నాయకుల పేర్లు కాకుండా మహానీయులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరును నూతన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు పెట్టాలని, మార్కెట్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు)పార్టీ బెల్లంపల్లి పట్టణ,మండల కార్యదర్శులు ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# గుత్తగా తెచ్చి.. గుట్టుగా అమ్మి

## టపాసుల వ్యాపారుల దందా

- రహస్యంగా గోదాముల్లో నిలువ
- పేలుతున్న అక్రమ టపాసులు
- దొడ్డిదారిన మార్కెట్లోకి సరఫరా
- రవాణా బిల్లుల్లో మాయాజాలం
- సరుకు చూపేది రూ.వందల్లో.. రవాణా చేసేది లక్షల్లో
- ఉమ్మడి జిల్లాల్లో ప్రతీ ఏటా కోట్ల రూపాయల్లో అక్రమ వ్యాపారం
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు సాగుతోంది ఏటా దీపావళి బాణసంచా వ్యాపారం.. చిన్నా, పెద్ద తేడాలేకుండా సందడిగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను కొందరు అక్రమార్కులు తమకు సిరులు కురిపించే వేడుకగా మార్చుకుంటున్నారు. పండుగ ఇంకా ఒక్క రోజు ఉండడంతో అధికారులు ఒకపక్క బాణసంచా విక్రయాలకు ఏర్పాట్లు చేస్తుంటే... సరుకు అక్రమమార్గంలో ఎలా తేవాలనే ప్రణాళికల్లో కొందరు వ్యాపారులు ఉన్నట్లు సమాచారం.. అక్రమంగా బాణసంచా దిగుమతిని సహించేది లేదని విజిలెన్స్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు చెబుతున్నా... ఏటా ఈ తంతు షరా మామూలుగానే సాగుతోంది.. దాంతో ఈ వ్యవహారంలో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. అధికారులు కూడా పండుగకు అన్ని ఏర్పాట్లూ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అన్ని డివిజన్‌లలో దీపావళికి టపాసులు అమ్ముకోవడానికి ప్రదేశాల ఏర్పాట్లు, లైసెన్స్‌ల మంజూరుకు కసరత్తు చేస్తున్నారు. బాణసంచా విక్రయదారులు 12వ తేదీలోగా రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. అయితే.. ఇంత చేస్తున్న అధికారులు సంబంధిత వ్యక్తులు అమ్మే సామగ్రి అధికారికంగా తీసుకువచ్చిందేనా..? లేక దొడ్డిదారిన తీసుకువచ్చి అమ్ముతున్నారా..? అన్న విషయాలను మాత్రం పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. పండుగ కంటే రెండు రోజుల ముందు నుంచూ ప్రారంభమయ్యే ఈ వ్యాపారంలో.. అక్రమాలకు పాల్పడి కోట్లలో ఆదాయం గడిస్తున్నారు. దొడ్డిదారిన దొంగసరుకు తీసుకొచ్చి కోట్ల రూపాయల ఆదాయం గడిస్తున్నారు.. జిల్లాలో సాగే ఈ వ్యాపారంలో ప్రతియేటా సగానికి పైగా అక్రమంగానే సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. జిల్లాలో అక్రమవ్యాపరం సాగుతోందడానికి గతంలో లారీల కొద్దీ పట్టుబడ్డ బాణసంచానే నిదర్శనంగా నిలుస్తోంది.. ఈ యేడాది బాణసంచా నిల్వలపై, విక్రయాలపై, రవాణాపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ వ్యాపారం సాగేదిలా...

నిబంధనల ప్రకారం వ్యాపారులకు లైసెన్స్‌లు కేటాయించిన తర్వాత మాత్రమే సామగ్రి కొనుగోలు చేయాలి.. కానీ.. కొందరు వ్యాపారులు ముందుగానే సామగ్రి తీసుకువచ్చి నిల్వ ఉంచుతున్నారు.. సరుకును తీసుకువచ్చేవారు ప్రభుత్వానికి ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది.. ఈ కారణంగా.. చాలామంది వ్యాపారులు వారు తీసుకువచ్చే సరుకును వేబిల్లుల్లో తక్కువగా చూపిస్తారు.. ఒక లోడు లారీలో రూ.50లక్షల సరుకు ఉంటే... దానిని కేవలం రూ.5లక్షల సరుకు ఉన్నట్టుగా చూపిస్తున్నారు. సరుకును రాత్రిపూట మాత్రమే రవాణా సాగిస్తారు.. జిల్లా కేంద్రాలకు తీసుకువచ్చిన తర్వాత ఆ సామగ్రిని విభజించి, జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తారు. ఇలా అక్రమ రవాణా ద్వారా జిల్లాకు చేరుకునే దీపావళి సామగ్రి విలువ దాదాపు రూ.10కోట్లు ఉంటుందనేది అంచనా.. ఎలాంటి పేలుడు పదార్థాలనూ జనసంచారం ఉండే ప్రదేశాల్లో నిల్వ ఉంచడం కానీ.. బస్సుల్లో, రైలులో రవాణా చేయడం కానీ నేరం.. కానీ రాత్రిపూట నడిచే కొన్ని ప్రైవేటు బస్సుల్లో ఈ రవాణా సాగుతోంది.. మరి కొన్ని ప్రైవేటు పార్శిల్ సర్వీసుల్లో దీపావళి సామగ్రిరి కూడా సాదారణ పార్శిల్ కింద చూపించి రవాణా చేస్తున్నారు.

ఈ శాఖలు దృష్టి సారించాల్సిందే...

జిల్లాలో ప్రతియేటా సాగుతున్న ఈ అక్రమ వ్యాపారానికి చెక్ పెట్టాలంటే విజిలెన్స్ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక శాఖా అధికారులు తప్పనిసరిగా దృష్టి సారించాల్సిందే. అక్రమ వ్యాపారం సాగించే వ్యాపారులు సరుకు తీసుకువచ్చేటప్పుడు వేబిల్లులో తక్కువగా చూపి ఎక్కువ సరుకును జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. వాస్తవానికి షాపులు కేటాయించిన తర్వాత ఆయా వ్యక్తులకు సంబంధించిన గోదాముల్లో ఎంతస్టాకు ఉంది..? అనే విషయాన్ని పరిశీలించాల్సిన రెవెన్యూ అధికారులు కూడా ఆ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.. జిల్లాకు ఎంత స్థాయిలో పేలుడు పదార్థాలు వస్తున్నాయి..? అవి ఎక్కడెక్కడ ఎంతెంత స్థాయిలో ఉన్నాయి..? ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ఏ మేరకు నష్టం వాటిల్లుతుంది..? అన్న విషయాలను నమోదు చేసుకుని చర్యలు తీసుకోవాల్సిన అగ్నిమాపకశాఖ కూడా నామమాత్రంగానే చర్యలు చేపడుతోందనే విమర్శలు ఉన్నాయి.. వీటికి తోడు విజిలెన్స్ నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టడం, మరోవైపు చెక్‌పోస్టులను ఎత్తివేయడం, ఈ రెండింటికీ తోడు జిల్లాలో కోట్ల రూపాయల టపాసుల పన్ను ఎగవేస్తున్నా... వారిపై వాణిజ్య పన్నుల శాఖ కన్నుమాత్రం పడటం లేదు.

చిన్నబోతున్నారు...

చిన్న వ్యాపారులకు ఈ అక్రమ వ్యాపారం వల్ల పెద్ద దెబ్బ తగిలే అవకాశం ఉంది.. వారు నిబంధనల ప్రకారం లైసెన్స్ మంజూరైన తర్వాత స్టాకు తెచ్చుకోవడం వల్ల ఆయా వ్యాపారులు ఖచ్చితమైన ధరలకు అమ్మితేనే వారికి కొద్దోగొప్పో లాభం వస్తుంది.. కానీ.. అక్రమ వ్యాపారం చేసేవారు తక్కువ రేట్లకు సామగ్రి ఇవ్వడంతో.. కొనుగోలుదారులు అటువైపు మొగ్గుచూపుతారు.. చిన్న వ్యాపారులు చిన్నబోయే ప్రమాదం ఉంది. ఎప్పటినుంచో జిల్లాలో ఈ అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ.. అధికారులు ఏమాత్రం దానిపై దృష్టిసారించడంలేదన్న విమర్శలు చేస్తున్నారు.




- దరఖాస్తు ఫాం విడుదల చేసిన సర్కార్
- సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి వివరాలు
- రెండు పార్టులుగా వివరాల సేకరణ

(ప్రభాత సమాచారం, ప్రతినిధి ఆదిలాబాద్)

తెలంగాణంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వహించేందుకు రెడీ అయింది. సర్వేకు సంబంధించి ఇప్పటికే అసెంబ్లీ ఆమోదంలభించిన విషయం తెలిసిందే. అయితే.. నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ సర్వేకు సంబంధించిన ఓ ఫాంను ప్రభుత్వం విడుదల చేసింది. ఓ కుటుంబానికి సబంధించిన వివరాలను రెండు పార్టులుగా సేకరించనున్నట్టుగా ఈ ఫామ్ ఫార్మాట్ ఉంది. అందులో చాలా వివరాలకు స్టార్ మార్క్ ఉండటం గమనార్హం.

**పార్టు-1లో...**

కుటుంబ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన సమాచా రాన్ని అధికా రులు నమోదు చేసుకోనున్నారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు కుటుంబ యజమానితో ఉన్న రిలేషన్, మతం, కులం, సామాజిక వర్గం, మాతృభాష, ఆధార్ కార్డు వివరాలు సేకరించనున్నారు. వీటితో పాటుగా .. దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారికి సంబంధించి సమాచారం, వైవాహిక స్థితి కూడా నమోదు చేసుకోనున్నారు. అలాగే చదువుకు సంబంధించిన వివరాలను కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఇందులో ఎలాంటి పాఠశాలలో విద్యను అభ్యసించారు, విద్యార్హతలు, అత్యున్నత విద్య ఏ మాధ్యమంలో చదివారనే వివరాలతో పాటు.. పాఠశాలలో చేరిన నాటికి వయసు, బడి మానేసినట్టయితే అందుకు సంబంధిం చిన వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. వీటితో పాటు కుటుంబ సభ్యులకు సంబంధిందిన వివరాలు, పన్ను కడితే వాటికి సంబంధించిన సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు కూడా తీసుకోనున్నారు. ఇతర వివరాలు కూడా సేకరించనున్నారు. మరో వైపు.. ఆ కుటుంబ సభ్యుల రాజకీయ నేపథ్యం గురించి కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఒకేవేళ కుటుంబంలో ఎవరైనా వలస కార్మికులు ఉంటే వాళ్లకు సంబంధించిన వివరాలు కూడా అధికారులు నమోదు చేసు కోనున్నారు. ఉద్యోగ, ఉపాధి వివరాలను కూడా ప్రభుత్వం పార్టు-2లో నమోదు చేసుకోనుంది. ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించి వివరాలు.. బిజినెస్ అయితే వార్షిక ఆదాయం, రోజువారి వేతన కార్మికులు అయితే ఆ రంగానికి సంబంధించి వివరాలు సేకరించనున్నారు.కుల వృత్తులు చేస్తున్నట్టయితే.. వాటికి సంబంధించిన వివరాలు కూడా సేకరించనున్నారు. వార్షిక ఆదాయం వివరాలు, పన్ను కడితే వాటికి సం బంధించిన సమాచారం, బ్యాంక్ అకౌంట్ డిటెయిల్స్ కూడా తీసు కోనున్నారు.

**భూముల వివరాలు..**

కుటుంబానికి ఉన్న భూముల వివరాలను సైతం ప్రభుత్వం సేకరించనుంది. ధరణి పాస్ బుక్ ఉన్నట్టయితే దాని నెంబర్, ఆ భూమిని ఏ రూపంలో పొందారు, భూమి ఏ రకం.. వ్యవసాయ భూమి అయితే దానికి సాగు నీటి వనరు ఏంటీ.. ఒకవేళ కౌలు భూమిలో పంట సాగు చేస్తున్నట్టయితే.. దానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు. దీంతో పాటు.. రిజర్వేషన్, దానికి సంబంధించిన ప్రయోజనా కుటుంబానికి ఉన్న అప్పులు, ఏ అవసరం నిమిత్తం తీసుకున్నారు.. ఎక్కడి నుంచి పొందారు.. లాంటి వివరాలతో పాటు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల్లో పాల్గొన్నారా..? పశుసంపద వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహానికి సంబంధించిన వివరాలు, తాగునీటి వనరులు, వంట కోసం ఉపయోగించే ప్రధాన ఇంధనం లాంటి వివరాలను అధికారులు సేకరించనున్నట్టుగా.. విడుదల చేసిన ఫామ్ ద్వారా తెలుస్తోంది.

**6నుంచి సర్వే..**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.. నవంబర్ 6వ తేదీ నుంచి మొదలు కానుంది. రాష్ట్ర ప్రణాళిక శాఖకు ఈ సర్వే బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు జీవో నెంబర్ 18ను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన విషయం తెలిసిందే. సమగ్ర కుటుంబ సర్వే చేయాలని ఫిబ్రవరి 4న కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని గతంలో అసెంబ్లీ ఆమోదించడంతో ఈ మేరకు అధికారులు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## ముగిసిన జిల్లా స్థాయి అండర్ 19 అండర్ 14 గురుకుల విద్యాసంస్థల క్రీడా ఉత్సవాలు






**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల జిల్లా స్థాయి క్రీడా స్థాయి ఉత్సవాలు అండర్ 19 అండర్ 14 ముగింపు కార్యక్రమం సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా విద్యార్థులను అభినందిస్తూ వారికి కొన్ని సలహాలు సూచనలు ఇవ్వటం జరిగింది విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలన్నారు క్రీడలు ఆడటం వలన సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు విద్యార్థులు తమ ఆహార అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు గెలుపోటములకు అతీతంగా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు విజేతలు : అండర్ 19 ఓవరాల్ ఛాంపియన్ షిప్, అండర్ 14 ఓవరాల్ ఛాంపియన్ షిప్ లలో గెలుపొందారు.

# గిరిజన సంక్షేమ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

## వసతుల పరిశీలన - రెండు రోజుల పాటు పర్యటించి నివేదిక సేకరణ



**బోథ్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాల (బోథ్)ను న్యాక్ బృందం సందర్శించింది. దేశవ్యాప్తంగా కళాశాలలో నాణ్యత ప్రమాణాలపై ఇచ్చే గుర్తింపు ప్రక్రియలో భాగంగా న్యాక్ బృందం రెండు రోజులపాటు కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బోధన పద్ధతులు సౌకర్యాలను, వసతులను పరిశీలించారు. కళాశాలలోని విద్య ప్రమాణాలు ఎలా ఉన్నాయో పరిశీలించి వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల ఆధారంగా గ్రేడ్లు కేటాయించేందుకు నివేదికను స్టీల్ కవర్లో బెంగళూరులోని న్యాక్ కేంద్రానికి పంపారని కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న తెలిపారు. న్యాక్ బృందంలో ప్రొఫెసర్ ప్రతాప్ జ్యోతి, హ్యాండిక్యూ వైస్ ఛాన్సలర్ గౌహతి యూనివర్సిటీ అస్సాం, ప్రొఫెసర్ జయరాజ్ ఆమీన్ మంగళూరు యూనివర్సిటీ, ప్రొఫెసర్ లక్ష్మణ్ పుణె కళాశాల, గురుకుల సంక్షేమ విద్యా సంస్థ నుండి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సతీష్ గౌడ్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ మా కొద్దు

## 100 రోజులకు చేరిన దీక్ష

**దిలావర్‌పూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** దిలావర్పూర్ మండలంలో దిలావర్పూర్ - గుండపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరే కంగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 100 రోజులకు చేరింది. దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు 100వ రోజు పురస్కరిం చుకొని వివిధ కార్యక్రమాలు చేపట్టారు. దీక్ష స్థలం నుంచి గ్రామంలోని హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహిం చారు. హనుమాన్ ఆలయం నుండి కాల్వ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు పాదయాత్రగా చేరుకొని ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి దీక్ష స్థలానికి చేరుకుని వంట వారు కార్యక్రమం నిర్వహించారు. జె ఎ సి నాయకులు మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు అయ్యేంత వరకు దీక్షలు, ధర్నాలు చేస్తామని ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్టరీని ప్రారంభం కాకుండా అడ్డుకుంటామని ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీ రద్దు చేయాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని జె ఎ సి నాయకులు తెలిపారు. మంగళవారం సాయంత్రం జెఏసి నాయకులు ప్రజలు డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తూ గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉన్నామని ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకుంటామని నినాదలు చేస్తూ గ్రామంలో తిరిగారు.

# సీఎంను కలిసిన ట్రిపుల్ ఐటీ వీసీ

**బాసర, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో బాసర ట్రిపుల్ ఐటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ట్రిపుల్ ఐటీ వీసీగా అవకాశం కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వీసీ కోరారు. ట్రిపుల్ ఐటీ అభివృద్ధి కృషి చేస్తానని సీఎం హామి ఇచ్చినట్లు వీసీ తెలిపారు.



# జైనూర్ ఘటన నిందితునిపై పీడీ యాక్ట్ నమోదు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** జైనూర్ ఆదివాసి మహిళపై గత నెలలో జరిగిన హింసాత్మక దాడిలో నిందితుడైన ముగ్ధం పై పీడి ఆక్ట్ నమోదైనట్లు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. నిందితులకు కఠినమైన శిక్షలు విధించే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం ముక్తకంఠంతో విధులు నిర్వర్తిస్తుందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే , తప్పు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయస్థానంనందు శిక్షలు విధించబడతాయని తెలిపారు. పిడి యాక్ట్ నమోదు చేస్తూ నేరాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలుపుతూ, జైనూర్ ఘటన నిందితుడిపై మంగళవారం చర్లపల్లి జైలులో ధ్రువీకరణ పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. పీడి యాక్ట్ నమోదు చేయడం వల్ల నేరాలు తగ్గు ముఖం పడతాయని తెలిపారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ తెలిపారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా సీవీఎన్ రాజు బాధ్యతల స్వీకరణ



**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా సీవీఎన్ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్ లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా నిర్మల్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న సీవీఎన్ రాజు ఆదిలాబాద్‌కు బదిలీపై వచ్చారు. మంగళవారం ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి సహకారంతో పట్టణ అభివృద్ధికి పాటు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# హాజీపూర్‌లో పెద్దపులి కలకలం

**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ధర్మారం, టీకనపల్లి గ్రామాల సరిహద్దుల్లో పెద్దపులి సంచరించినట్టు అటవీశాఖ అధికారులు గుర్తించారు. మంగళవారం బుగ్గగుట్ట ప్రాంతంలో గొర్రెల మందపై దాడి చేసి మూడు గొర్లను చంపి తిన్నట్టు కాపారులు తెలిపారు. పులి దాడి ఘటన గురించి తెలుసుకున్న గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అధికారులు పాదముద్రల ఆధారంగా పెద్దపులి సంచరిస్తున్నట్టు నిర్ధారించారు. గ్రామస్తులు అటవీ ప్రాంతంలోకి వెళ్లకూడదని, అడవి సమీపంలో పశువులను మేపకూడదని చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అటవీశాఖ ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీచేశారు.



# ఉత్సాహంగా యోగాసన ఎంపిక పోటీలు..

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసన ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. మంగళవారం స్టేడియంలో అండర్ 14, 17 బాల, బాలికల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు సుమారుగా 80 మంది క్రీడాకారులు ఎన్రోల్ చేసుకున్నారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని, నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రేణుక, సంతోష్,చరణ్ పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు సరయు ఎంపిక



**ముథోల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** ముథోల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సరయు అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. క్రీడా సమాఖ్య నిర్మల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్యాల్ లో 28న జరిగిన అండర్ -17 ఇయర్స్ బాలికల కబడ్డీ జోనల్ స్థాయి సెలక్షన్స్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికవ్వడం జరిగింది. వచ్చేనెల నవంబర్ మూడో తారీకు నుండి మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుంది. విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.